TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 72 | మంగళవారం 29-10-2024 | పేజీలు : 5 | వెల :4/-



## భవిష్యత్తులో యుద్ధ విమానాలనూ
# ఎగుమతి చేస్తాం

- ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది: ప్రధాని మోదీ
- దేశ రక్షణ రంగంలో నేడు కీలక ఘట్టం
- ఇకపై దేశీయంగానే సైనిక రవాణా విమానాల తయారీ
- ఎయిర్ బస్ సహకారంతో పరిశ్రమ ఏర్పాటు చేసిన టాటా సన్స్

**న్యూఢిల్లీ :** గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయడంపై దృష్టి సారించింది.ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు.





ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్-స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.
గుజరాత్ వడోదరలో C-295 డిఫెన్స్ రవాణా విమానాల తయారీ ప్లాంట్ ప్రారంభమైంది.. భారత ప్రధాని మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఈ ప్లాంట్ ను ప్రారంభించారు. ఎయిర్‌బస్ డిఫెన్స్ సంస్థతో కలిసి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేసింది.. భారత రక్షణ శాఖ కోసం 40 విమానాలను ఈ ప్లాంట్‌లో ఎయిర్‌బస్-టాటా తయారు చేయనున్నాయి.భారతదేశంలో ప్రైవేట్ రంగంలో తొలి యుద్ధ విమానాల తయారీ కర్మాగారం అందుబాటులోకి వచ్చింది. గుజరాత్‌లోని వడోదరలోని టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌లోని నెలకొల్పిన సి-295 సైనిక రవాణా విమానాల ఉత్పత్తి ఫ్యాక్టరీని

మిగతా 2లో

## అన్న క్యాంటీన్‌కు విరాళమిస్తే
# ఐటి మినహాయింపు

- చంద్రబాబు అభ్యర్ధనకు కేంద్ర ఓకే
- ఇక అన్నక్యాంటిన్ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు
- దాని ద్వారా నిధుల సమీకరణ
- విరాళాలు ఇకపై ట్రస్ట్ కే అందించాలి



**అమరావతి :** ఏపీలో అన్న క్యాంటీన్లకు ఇచ్చే విరాళాలకు ఇక ఆదాయపన్ను మినహాయింపు లభించనుంది. ఈ మేరకు చంద్రబాబు కేంద్రానికి చేసిన అభ్యర్ధనకు కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం 'అన్న క్యాంటీన్' పేరుతో ఛారిటబుల్ ట్రస్టును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ట్రస్ట్ కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద వివిధ సంస్థల నుంచి కూడా విరాళాలు సేకరించనున్నారు.. ఇందుకు ఆదాయపన్ను, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల విభాగాలనుంచి అనుమతులు లభించాయి. వచ్చే నెలలో ట్రస్టు ప్రారంభమవుతుంది. ఆ రోజు నుంచి విరాళాలు ట్రస్ట్ ఇవ్వవలసి ఉంటుంది.. ట్రస్ట్ కు ఇచ్చిన విరాళంపై ఆదాయపన్ను చట్టం 80 సిసి ప్రకారం వంద శాతం పన్ను మినహాయింపు ఇస్తారు.

## రాజకీయాల్లో రాక్షస క్రీడలు
# మానేయండి: కేటీఆర్

- దీపావళికి కూడా రైతులను దివాలా తీయిస్తారా అంటూ కేటీఆర్ ఫైర్
- రాజకీయాలపై ఉన్న శ్రద్ధ రైతులపై ఎందుకు లేదంటూ ప్రశ్న
- రైతుల విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు




**హైదరాబాద్:** దసరా పండగకే కాదు... దీపావళి వేళ కూడా రైతులను దివాలా తీయిస్తారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. రాజకీయాలపై చూపిస్తున్న శ్రద్ధ... ధాన్యం కొనుగోలుపై ఎందుకు చూపించరు? రైతులంటే ఎందుకంత చిన్నచూపు? మీ గారడీ హామీలు నమ్మి మోసపోతున్నందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షస క్రీడలు ఆపేసి రైతులను ఆదుకోవడంపై దృష్టి సారించండి అని కేటీఆర్ హితవు పలికారు. రైతుల విషయంలో రాజకీయాలు చేయొద్దని స్పష్టం చేశారు.
కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా... ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు రావడంలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాలతో రోజురోజుకు ఆదాయం తగ్గుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.
మీ పిచ్చి చేష్టలకు కొత్తవి కొనాలన్నా, పాతవి అమ్మాలన్నా జనం భయపడుతున్నారని చెప్పారు. త్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ) ఫైర్ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాలతో రోజురోజుకు ఆదాయం తగ్గుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ పిచ్చి చేష్టలకు

మిగతా 2లో

## ఈవి కంపెనీల ప్రతినిధులతో
# నారా లోకేష్ భేటి

- ఆ రంగంలో పెట్టుబడి పెట్టాలని ఆహ్వానం
- ఈవి రంగానికి అనంతపురం వ్యూహాత్మక ప్రదేశం
- స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- పెరోట్, టెస్లా సంస్థల తో నారా లోకేష్ చర్చలు
- సానుకూలంగా స్పందించిన అమెరికా కంపెనీలు



**ఆస్టిన్ (యుఎస్ఎ):** ఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. పెరోట్, టెస్లా సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానించారు. నేటి ఉదయం పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని ఆయనకు వివరించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో పోర్టులు, హైవేలు, పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై రాస్ పెరోట్ సానుకూలంగా స్పందించారు.

**అనంతకు రండి... టెస్లాకు ఆహ్వానం**

అంతకు ముందుఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అంతర్జాతీయంగా

మిగతా 2లో

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలి: సీతక్క



2లో

## చారణకు రమ్మంటూ రాజ్ పాకాలకు నోటీసులు.. హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్ బావమరిది




- కేటీఆర్ కు పొన్నం కౌంటర్
- ఎక్కువ మందితో మందు పార్టీ అయితే అనుమతి తప్పనిసరి
- ఆ పార్టీలో డ్రగ్స్ తీసుకుని చిక్కిన విజయ్ మద్దూరి
- తప్పులు మీరు చేసి మా ప్రభుత్వంపై నిందలా
- స్థానికులు ఫిర్యాదుతోనే ఫామ్ హౌజ్ పై దాడి

## దావత్‌లకు.. నిబంధనలు
# పాటించండి..



**హైదరాబాద్:** పార్టీలు, పండగల దావత్‌లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజ్‌పాకాల జన్వాడ ఫాంహౌజ్ ఘటన మీద కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. ఫామ్ హౌజ్ లలో, ఇళ్లలో, ఫంక్షన్ హాలులో పార్టీలు చేసుకోవచ్చున్నారు. అయితే కొన్ని నియమ, నిబంధనలు పాటించాలన్నారు..

మిగతా 2లో

## హైదరాబాద్‌లో నెల రోజుల పాటు
# ఆంక్షలు: సీవీ ఆనంద్

- బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన ఉద్ధృతం
- తమ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక
- ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో ఆంక్షలు
- నేటి నుంచి నవంబర్ 28 వరకు సమావేశాలు, ర్యాలీలపై నిషేధం




**హైదరాబాద్:** ఏక్ పోలీస్ విధానం అమలు, సస్పెండ్ చేసిన కానిస్టేబుళ్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు గత కొన్నిరోజులుగా చేస్తున్న ఆందోళన ఉద్ధృతమైంది. యూనిఫాంలతో వచ్చి సచివాలయాన్ని ముట్టడిస్తామని బెటాలియన్ కానిస్టేబుళ్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో

మిగతా 2లో

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం 29 అక్టోబర్ 2024

# భవిష్యత్తులో యుద్ధ విమానాలనూ ఎగుమతి చేస్తాం

స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. వచ్చే ఏడాది సెప్టెంబరు నుంచి ఉత్పత్తి మొదలవుతుంది. C-295 విమానాల FAL ప్లాంట్‌కు ప్రధాని మోదీ 2022లో శంకుస్థాపన చేశారు.
సైన్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతోన్న కేంద్రం.. స్పెయిన్ నుంచి రఫేల్ యుద్ధ విమానాలతో పాటు సైనిక రవాణా విమానాల కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో సీ 295 సైనిక రవాణా విమానాలను రూ.21 వేల కోట్లతో కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా సీ-295 రకం మిలటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.
ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న మిలటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కంటే శక్తివంతమైన ఇంజిన్, ఎక్కువ బరువును మోసుకెళ్లే సామర్థ్యం సీ-295 సొంతం. దీంతో 6 దశాబ్దాలుగా వినియోగిస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను వీటితో భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించింది.
2021 సెప్టెంబర్‌లో భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం 56 విమానాల్లో 16 విమానాలను నేరుగా తయారు చేసి అప్పగించడంతో పాటు మరో 40 విమానాలను భారత్‌లోనే తయారు చేయాల్సి ఉంటుంది.
ఇందుకోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్‌తో కలిసి గుజరాత్‌లోని వడోదరలో ప్లాంట్ ఏర్పాటు చేసింది. సైనిక అవసరాల కోసం భారత దేశంలో ఏర్పాటైన తొలి ప్రైవేట్ సెక్టార్ అసెంబ్లీ లైన్ కూడా ఇదే.
ఈ ప్లాంట్ నుంచి తొలి విమానం 2026 సెప్టెంబర్‌లో బయటకు రానుంది. అప్పటి నుంచి మొదలుపెట్టి 2031 ఆగస్ట్ నాటికి మొత్తం 40 విమానాలను ఇక్కడ తయారు చేస్తారు. ప్రారంభోత్సవ వేడుకలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వడోదరలో తయారు చేసిన విమానాలను భవిష్యత్తులో ఎగుమతి చేస్తామని చెప్పారు. "టాటా-ఎయిర్‌బస్ తయారీ కేంద్రం భారతదేశం-స్పెయిన్ సంబంధాలను, 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుందని తెలిపారు.
C-295 విమానాల FAL ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ 2022, అన్నారు. ఈ సందర్భంగా టాటా సన్స్ మాజీ ఛైర్మన్ రతన్ టాటాకు కూడా ప్రధాని మోదీ నివాళులు అర్పించారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న మేధావులు.. టాటా ఈ నెల ప్రారంభంలో 86 సంవత్సరాల వయస్సులో మరణించారంటూ గుర్తుచేసుకున్నారు.

# ఈవి కంపెనీల ప్రతినిధులతో నారా లోకేష్ భేటి

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో జగజ్జేతగా ఉన్న టెస్లా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.
ఈ సందర్భంగా సిఎఫ్ఓ వైభవ్ తనేజా మాట్లాడుతూ... ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజిలో తమ సంస్థ గ్లోబల్ లీడర్ గా ఉందని తెలిపారు. ఇంటి నుండి గ్రిడ్ వరకు బ్యాటరీ పవర్ స్టోరేజి పరికరాలు, సోలార్ ప్యానల్స్, సోలార్ షింగిల్స్, డ్రైవింగ్ ఇన్నొవేషన్, మోడల్ -3, పవర్ వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధనరంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది 18.8శాతం వృద్ధి సాధించి 832 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో 97బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపారు.
అనంతరం లోకేష్ మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు గారి నేతృత్వాన 2029 నాటికి ఎపిలో 72 గిగావాట్ల రెన్యువబుల్ అఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మా లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల సహాయ,సహకారాలు అవసరమని అన్నారు. గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు, కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలను రాష్ట్రానికి రప్పించారు. ఇప్పుడు ఎలక్ట్రికల్ వెహికల్స్ తయారీ, రెన్యువబుల్ ఎనర్జి, గ్రీన్ ఎనర్జీ రంగాలపై ఆయన దృష్టిసారించారు.
ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా టెస్లా ఈవి తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుంది. ప్రగతిశీల నాయకత్వంలో పరిశ్రమలకు అనుకూలమైన సులభతరమైన విధానాలు ఎపిలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాలను అమర్చడంలో భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ ఆశయాలకు అనుగుణంగా రెన్యువబుల్ ఎనర్జీపై దృష్టిసారిస్తే సహకారం అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ రాబోయే డేటా సెంటర్, ఐటి హబ్‌లకు వినూత్న బ్యాటరీ పవర్ స్టోరేజి పరిష్కారాలు అవసరం, టెస్లా ఎపికి వస్తే ఈ రంగంలో కీలకపాత్ర వహించే అవకాశం ఉంటుంది. రాష్ట్రవ్యాప్త ఈవి ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, సూపర్‌చార్జింగ్ టెక్నాలజీ అమలులో భాగస్వామ్యం వహించండి. ఆర్ అండ్ డి, ఇన్నోవేషన్‌లో కీలక పాత్ర పోషిస్తూ, స్థిరమైన ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిన టెస్లా... ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంట ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.

## రాజకీయాల్లో రాక్షస క్రీడలు మానేయండి: కేటీఆర్

కొత్తవి కొనాలన్నా, పాతవి అమ్మాలన్నా జనం భయపడుతున్నారని చెప్పారు. తమవి సంపద పెంచే ఆలోచనలని, మీవి ఉన్నది ఊడ్చే సావు తెలివితేటలని మండిపడ్డారు. తాము బంగారు బాతును చేతిలో పెట్టామని, మీరు పదినెలలకే చిప్ప చేతిలో పేట్టారని విమర్శించారు.
హైడ్రా దెబ్బకు హైదరాబాద్‌లో సొంతింటి కలలు కలగానే మిగిలిపోయాయన్నారు. మూసీ ముష్టి పనులకు కొత్తగా కట్టేటోడు లేక కట్టినా కొనేటోడు లేక రియల్ బూమ్ కాస్త రియల్ బాంబులయ్యాయని చెప్పారు.
కాసులపై నీ కక్కుర్తి నిర్ణయాలు రాష్ట్రన్ని అధోగతిపాలు చెస్తున్నాయని దుయ్యబట్టారు.
నాడు నిత్యం కళకళలాడే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, నేడు బోసిపోయాయని విమర్శించారు. నీ పదినెలల పాపపు పాలనలో రాష్ట్రానికి ప్రతిరోజు నష్టమేనంటూ ఫైర్ అయ్యారు. బంగారు తెలంగాణను బక్కచిక్కిస్తున్న నీ దౌర్భాగ్యపు పాలనకు ఇదిగో ఈ లెక్కలే సాక్ష్యాలంటూ ట్వీట్ చేశారు.

## దావత్‌లకు .. నిబంధనలు పాటించండి..

ఎక్కువ మందితో మందు పార్టీలు చేస్తే ఎక్సైజ్ ఫీజు చెల్లించి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. విదేశీ మద్యం అయితే దానికి తగిన ఎక్సైజ్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇక, అదే పార్టీకి హాజరైన విజయ్ మద్దూరికి కొకైన్ డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్ రిపోర్ట్ ఎలా వచ్చిందని కేటీఆర్ ను ప్రశ్నించారు పొన్నం. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకే పోలీసులు జన్వాడ ఫామ్‌హౌస్ లో జరుగుతున్న పార్టీపై రెయిడ్స్ చేశారని పేర్కొన్నారు. తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు తమపై అకారణంగా తమ సర్కార్‌పై బురదజల్లేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. తాము ప్రభుత్వంలో ఉన్నప్పటికీ తమకు ఎవరిపైనా ఎలాంటి కక్ష సాధింపులు లేవన్నారు.
ప్రజల్లో అపోహలు కలిగించేలా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు పొన్నం. కేటీఆర్ బామ్మర్ది ఇంట్లో సోదాలకు సీఎం, మంత్రులకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. ఫిర్యాదులు వస్తే అధికారులు వారి పని వారు చేస్తారన్నారు. దీన్ని కూడా బీఆర్ఎస్ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సిగ్గుచేటన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలి: సీతక్క

**హైదరాబాద్ :** కార్పొరేట్ కంపెనీలు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కోరారు. కంపెనీలు తమ సామాజిక కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. పలు కార్పొరేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలతో మంత్రి సీతక్క ప్రజాభవన్‌లో ఆదివారం భేటి అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజ మార్పులో కంపెనీలు, కార్పొరేట్లు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కంపెనీలు తమ వంతు చేయూత నివ్వాలి విజ్ఞప్తి చేశారు. ఒక్కో కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్, ములుగు వంటి అటవీ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కోరారు. కంపెనీలు పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో తమ సామాజిక బాధ్యతను, కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. ఒక లక్ష్యంతో సిఎస్ఆర్ నిధులను వెచ్చిస్తే మార్పు తథ్యమని అన్నారు.
మారుమూల ప్రాంతాల్లో ఉన్న అవకాశాలను, వనరులను, అవసరాలను కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలకు తెలియ చెప్పేందుకు వారితో కలిసి త్వరలో బస్సు యాత్ర చేపట్టనున్నట్టు మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, రాజర్షి షా, పలు కంపెనీలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.



**వరంగల్ :** బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం... ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ..

## చారణకు రమ్మంటూ రాజ్ పాకాలకు నోటీసులు.. హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్ బావమరిది

- ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో రాజ్ పాకాలకు నోటీసులు
- ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటికి నోటీసులు అతికించిన పోలీసులు
- తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని హైకోర్టులో రాజ్ పాకాల అత్యవసర పిటిషన్

**హైదరాబాద్ :** ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు బీఎన్ఎస్ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీచేసినట్టు మోకిల పోలీసులు తెలిపారు. ఈ కేసులో విచారణకు నేడు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. రాకుంటే తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.
పోలీసులకు ఆయన అందుబాటులోకి రాకపోవడంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివాసానికి నోటీసులు అతికించారు. విచారణకు రావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో హైకోర్టులో రాజ్ పాకాల అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు తనను అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని కోరారు. భోజన విరామం అనంతరం రాజ్ పాకాల పిటిషన్‌ను కోర్టు విచారించనుంది.

## అసిడిటీ సమస్యకు ఇంటి చిట్కాలు.. ఇలా చేయండి చాలు..



మారుతున్న జీవన శైలి, సమయపాలన లేకుండా భోజనం చేయడం గ్యాస్, అజీర్తి సమస్యలకు కారణమవుతున్నాయి. పండుగల సీజన్ అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వేయించిన నూనెలో కాల్చిన వంటకాలు, అర్ధరాత్రి వరకు మేల్కొనడం వంటివి పాటిస్తారు. పండుగ వేళ, సంవత్సరానికి ఒకసారే వస్తుంది.. అంటూ నచ్చినవి విందుగా లాగించేస్తుంటారు. పండుగ వేళ రుచికరమైన వంటకాల రుచి చూడకుండా ఉండడం కాస్త కష్టమే అని చెప్పవచ్చు. అయితే కింద ఇచ్చిన చిట్కాలను పాటించి అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

**అసిడిటీకీ కారణాలు..**

రోజువారీ జీవితంలో అజీర్తి, గ్యాస్ సమస్యలు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. సరైన సమయానికి నిద్ర పోకపోవడం, ఆహారంలో మసాలాలు, నూనె పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం, సమయ పాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు భోజనం చేయడం, భోజనానికి, భోజనానికి మధ్యలో ఎక్కువ విరామం తీసుకోవడం, ఆహారాన్ని త్వరగా నమిలి మింగడం, అర్ధరాత్రి వరకు మెళకువగా ఉండడం, పొగ తాగడం, మద్యం సేవించడం వంటి వాటిని అసిడిటీకి కారణాలుగా చెప్పవచ్చు.

**చిట్కాలు..**

భోజనం చేసిన అనంతరం చిన్న బెల్లం ముక్కను తింటే గ్యాస్, అసిడిటీ ఉండవు. అలాగే ఉదయాన్నే పరగడుపునే కనీసం 2 గ్లాసుల గోరు వెచ్చని నీటిని తాగాల్సి ఉంటుంది. రోజూ రాత్రి భోజనం అనంతరం చిన్న లవంగం మొగ్గను నమలడం వల్ల కూడా గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి. ఉదయాన్నే పరగడుపునే నాలుగైదు తులసి ఆకులను నమిలి తినవచ్చు. భోజనం చేసిన అనంతరం ఒక టీస్పూన్ సోంపు గింజలను నమిలి తింటుండాలి.
బంగాళాదుంపలను కాల్చి లోపలి గుజ్జులో కాస్త ఉప్పు కలిపి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. బాగా పండిన అరటి పండును తింటున్నా కూడా గ్యాస్, అసిడిటీ నుంచి బయట పడవచ్చు. అలాగే అర టీస్పూన్ వామును బాగా నలిపి తిని కాస్త ఉప్పు తినాలి. అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగాలి. ఇలా చేసినా కూడా అసిడిటీ నుంచి బయట పడవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే ఒక టీస్పూన్ అల్లం రసం సేవిస్తుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కడుపులో మంట కూడా తగ్గుతుంది.

**ఇలాంటి ఆహారం తినకండి..**

ఫ్రాజెన్ పౌల్ట్రీ లేదా డెయిరీ ఉత్పత్తులు. వీటిలో హై ప్రోటీన్లు, ఫ్యాట్ ఉంటాయి. వాటిని జీర్ణం చేసుకోవడం కష్టం. చక్కెర లేదా దాంతో చేసిన పదార్థాలను అతిగా తినకండి. నిమ్మ, ద్రాక్ష, దానిమ్మ, యాపిల్ పండ్లను మోతాదులో తినండి, అతిగా తింటే గ్యాస్, కడుపులో మంట వస్తాయి. పాలను మరీ వేడిగా కాకుండా చల్ల లేదా గోరు వెచ్చగా తాగడం. టీ, కాఫీలను అతిగా తీసకోవద్దు. ఇన్‌స్టంట్ ఫుడ్స్‌ను లేదా చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను, నూనె పదార్థాలను, జంక్ ఫుడ్స్‌ను ఎక్కువగా తినకండి.

## హైదరాబాద్‌లో నెల రోజుల పాటు ఆంక్షలు : సీవీ ఆనంద్

పోలీసులు ఆంక్షలు విధించారు. నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. హింసాత్మక ఘటనలు, అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆంక్షలు విధిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేటి నుంచి నవంబర్ 28వ తేదీ వరకు సమావేశాలు, ర్యాలీలు, సభలు, ధర్నాలు, రాస్తారోకోలను పూర్తిగా నిషేధిస్తున్నట్టు పేర్కొన్నారు.
బీఎన్ఎస్ సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించినట్టు తెలిపారు. ఆంక్షల్లో భాగంగా ఐదుగురికి మించి ఒకచోట గుమికూడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## దీపావళి వేళ ఢిల్లీలో చైనీస్ మొబైల్ జామర్ల గుర్తింపు.. ఇవీ ఎంత డేంజరో తెలుసా?



చైనా మొబైల్ జామర్ల గుర్తింపుతో దేశ రాజధానిలో కలకలం సృష్టిస్తోంది. ఢిల్లీలో పెను ముప్పును తలపెట్టేందుకు కుట్ర జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.దీపావళి పండుగ వేళ దేశ రాజధానిలో తీవ్ర కలకలం రేగింది. ఆదివారం(అక్టోబర్ 27) నాడు, ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్ పెద్ద కుట్ర బహిర్గతం అయ్యింది. భద్రతాపరమైన ముందుజాగ్రత్తగా తనిఖీలు చేపట్టిన పోలీసులకు షాకింగ్ వస్తువులను గుర్తించారు సుప్రసిద్ధ పాలికా మార్కెట్ నుండి 2 చైనీస్ మొబైల్ జామర్‌లను గుర్తించారు. భద్రతా కోణంలో స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
ఢిల్లీలోని పాలికా బజార్‌లో రెండు చైనీస్ మొబైల్ జామర్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ జామర్ సామర్థ్యం 50 మీటర్లు. షాపు యజమాని రవి మాథుర్‌ను అరెస్టు చేశారు. ఈ జామర్‌ను లజపతిరాయ్ మార్కెట్ నుంచి రూ.25 వేలకు తీసుకొచ్చానని, ఎక్కువ ధరకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నానని రవి చెప్పాడు. అటువంటి జామర్‌లను విక్రయించడానికి, లైసెన్స్ కానీ, అవసరమైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఇలాంటి వస్తువులను విక్రయించడానికి కేంద్రం కేబినెట్ సెక్రటేరియట్ మార్గదర్శకాలను రూపొందించింది. దీని ప్రకారం ఈ జామర్‌ను ఎవరూ విక్రయించడానికి వీలులేరు.
ఈ విషయాన్ని ఢిల్లీ పోలీసులు టెలికమ్యూనికేషన్ విభాగానికి తెలియజేశారు. ఇప్పుడు ఢిల్లీలోని ఇతర మార్కెట్లలో కూడా సోదాలు జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో మిస్టరీ పేలుడు జరిగింది. ఈ రకమైన జామర్‌ను ఉపయోగించడం ద్వారా ఘాతుకానికి పాల్పడ్డారు. ఎవరైనా అలాంటి సంఘటనను నిర్వహించడానికి కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగించవచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఇదిలావుంటే, ఢిల్లీలోని సీఆర్పీఎఫ్ స్కూల్ సమీపంలో బాంబు పేలుడు కేసులో ఆరుగురిని అనుమానితులుగా పోలీసులు గుర్తించారు. ఘటనకు ముందు వారంతా పేలుడు జరిగిన ప్రాంతానికి వెళ్లారు. పేలుడు ఖచ్చితమైన స్వభావాన్ని తెలుసుకోవడానికి పోలీసులు ప్రస్తుతం ఫోరెన్సిక్ నివేదిక కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు 100 మందిని విచారించామని పోలీసులు తెలిపారు.కాగా, చైనా మొబైల్ జామర్ల గుర్తింపుతో దేశ రాజధానిలో కలకలం సృష్టిస్తోంది. ఢిల్లీలో పెను ముప్పును తలపెట్టేందుకు కుట్ర జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పాలికా బజార్ మార్కెట్లో దొరికి చైనీస్ మొబైల్ జామర్ల అత్యంత ప్రమాదకరమని పోలీసులు భావిస్తున్నారు. 50 మీటర్ల దూరం వరకు మొబైల్ సిగ్నళ్లను జామ్ చేయగల సామర్థ్యం వీటి సొంతం. విద్రోహ శక్తులు జామర్లను ఉపయోగించి కమ్యూనికేషన్ వ్యవస్థను స్తంభింపజేసే ప్రమాదం ఉందని పోలీసులు భావిస్తున్నారు. జామర్ల వల్ల మొబైల్ ఫోన్, సెల్ ఫోన్ బేస్ స్టేషన్‌లను స్తంభించే ప్రమాదం ఉంది.వీటి వల్ల కమ్యూనికేషన్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడనుంది. 50 మీటర్ల పరిధిలో మొబైల్ సిగ్నల్స్ స్తంభించి, కాల్స్, మెసేజెస్, డేటా..ఏవీ పనిచేయవు. కమ్యూనికేషన్ వ్యవస్థను స్తంభింపజేసే ప్రమాదం ఉంది. ఇది విద్రోహ శక్తుల చేతిలో పడితే డేంజర్ అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. సంఘ విద్రోహ శక్తులు, నేరాలకు పాల్పడినప్పుడు ఈ జామర్లను ఉపయోగిస్తే బాధితులు మొబైల్ ద్వారా పోలీసులను కాంటాక్ట్ చేయడానికి అవకాశం ఉండదంటున్నారు సైబర్ నిపుణులు. ఈ నేపథ్యంలోనే తమ తనిఖీల్లో అనుమానాస్పద వస్తువులు లభ్యమయ్యాయంటున్నారు ఢిల్లీ పోలీసులు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా బ్యాగులను చూసినట్లయితే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వామ్మో.. ఏసీ బోగీలో ఇచ్చే దుప్పట్లను నెలకోసారే ఉతుకుతారట.!



రైలులోని ఏసీ బోగీలో ప్రయాణించేటప్పుడు ఈసారి సొంత దుప్పటి తీసుకెళ్లడం మేలు. ఎందుకంటే రైలు ప్రయాణంలో ఇచ్చే దుప్పటిని నెలకోసారి మాత్రమే ఉతుకుతారట. అంటే అప్పటికి అది వేలాదిమంది కప్పుకోగా వారి ఒంటిపై నాట్యం చేసిందన్నమాటే. ఈ విషయాన్ని స్వయంగా రైల్వేనే తెలిపింది. ఏసీ ప్రయాణికులకు అందించే దుప్పట్లను ఎన్ని రోజులకు ఉతుకుతారంటూ సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు రైల్వే ఇలా విస్తుపోయే సమాధానం ఇచ్చింది.
రైలులోని ఏసీ ప్రయాణికులకు నీట్‌గా ప్యాక్ చేసి ఓ కవర్‌లో పెట్టిన దుప్పటి, బెడ్‌షీట్, తలగడను రైల్వే అందిస్తుంది. తెల్లగా ఉండే ఇవి చూడగానే శుభ్రంగా ఉన్నట్టు అనిపిస్తాయి. నిజానికి ఇది తప్పని తాజాగా తేలిపోయింది. బెడ్‌షీట్, పిల్లో కవర్‌ను మాత్రం ఉపయోగించిన ప్రతిసారీ ఉతుకుతారట. కానీ, దుప్పట్లను మాత్రం నెలకు ఒకటి, రెండుసార్లు మాత్రమే వాష్ చేస్తారట. అంటే ఆ దుప్పటి ఎంతోమంది ప్రయాణికుల శరీరాలను వెచ్చబరిచిన అనంతరం మన వద్దకు వస్తుందన్నమాట. అయితే, దురంతో, గరీబ్‌రథ్ వంటి రైళ్లలో అదనంగా డబ్బులు చెల్లించి బెడ్డింగ్ సర్వీసును ఉపయోగించుకునే వీలుంది.ఆర్టీఐ ప్రశ్నకు రైల్వే ఇచ్చిన సమాధానం ప్రకారం.. రైలు జర్నీ పూర్తయిన తర్వాత పిల్లో కవర్, బెడ్‌షీట్‌ను లాండ్రీకి పంపిస్తారు. కానీ, దుప్పట్లను మాత్రం మళ్లీ చక్కగా ప్యాక్ చేసి సిద్ధంగా ఉంచుతారు. అవి మురికిగా కనిపించినా, వాసన వస్తున్నా అప్పుడు మాత్రమే వాటిని లాండ్రీకి పంపిస్తారట. కాగా, ఈ విషయాన్ని కాగ్ 2017లో తన నివేదికలో హెచ్చరించింది. రైలులో అందించే దుప్పట్లను కొన్నిసార్లు ఆరు నెలల వరకు ఉతకడం లేదని పేర్కొంది. సో.. ఈసారి రైలు ప్రయాణంలో దుప్పటిని వెంట తీసుకెళ్లడం మర్చిపోవద్దు.

## వాటి రాక కోసం.. దీపావళికి టపాసులు కాల్చని గ్రామస్థులు.!

**తమిళనాడు :** శివగంగ జిల్లాలోని కొల్లుక్కుడ్‌పట్టి , వెట్టంగుడిపట్టి గ్రామస్థులు దీపావళికి టపాసులు కాల్చరు. ఇంత పెద్ద నిర్ణయాన్ని వారు ఎందుకు తీసుకున్నారు? దీని వెనుక ఉన్న కథేంటి? ఓసారి ఫ్లాష్ బ్యాక్ కు వెళితే.. కొల్లుక్కుడ్‌పట్టి గ్రామ పరిసరాల్లోని వెట్టంగుడి అభయారణ్యానికి కొన్ని దశాబ్దాలుగా వలస పక్షులు వస్తున్నాయి. అక్కడే కొన్ని రకాల పక్షులు పిల్లల్ని కంటున్నాయి. ముఖ్యంగా శీతాకాలంలో స్విట్జర్లాండ్, రష్యా, ఇండోనేషియా, శ్రీలంక వంటి సుదూర ప్రాంతాల నుంచి వెట్టంగుడి అభయారణ్యానికి దాదాపు 15 వేల పక్షులు వలస వస్తాయి.అభయారణ్యానికి సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు వివిధ జాతుల పక్షులు వస్తాయి. గ్రే హెరాన్‌లు, డార్టర్‌లు, కామన్ టీల్స్ సహా మరో 5 నుంచి 10 రకాల వలస పక్షులు వస్తాయని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ అభయారణ్యం 38 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దాదాపు అర్ధశతాబ్దం నుంచి 200 జాతుల వలస పక్షులు వెల్లంగుడి అభయారణ్యానికి వస్తున్నాయని చెప్పారు. కొన్ని దశాబ్దాలుగా పక్షులను సురక్షితంగా చూసుకుంటున్నారు అక్కడి గ్రామాల ప్రజలు. దీపావళి సమయంలో టపాసులను పేల్చడం కానీ.. తమ పిల్లలు చేత కాల్చడం కానీ చేయకుండా పక్షుల కోసం స్వచ్ఛందంగా విరమించుకున్నారు. అయితే గత ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పక్షుల రాక తగ్గిందని.. పర్యాటకులు సైతం బాగా తగ్గారనీ గ్రామస్థులు అంటున్నారు. పక్షులను చూసేందుకు వచ్చే పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేవనీ అన్నారు. కోతుల బెడద కూడా ఎక్కువైందనీ అవి వచ్చి పక్షుల గూళ్లను పాడు చేస్తున్నాయన్నారు. అది కూడా పక్షులు రాక తగ్గడానికి ఒక కారణంగా చెప్పొచ్చున్నారు. దీనిపై ప్రకృతి ప్రేమికులు, పక్షి ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న గోపులాపూర్ వైన్స్ ను సీజ్ చేయండి





**లైసెన్స్ రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు**

**రోజుకు వేలల్లో - నెలకు లక్షల్లో - ఏడాదికి కోట్లల్లో దోపిడీ**

**స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున్నారని ఆరోపణ**

**క్వార్టర్ కు రూ.20, బీరుకు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున దోపిడీ**

**మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు**

**బుగ్గారం విడిసి, యండిసిల న్యాయ పోరాటం**

**బుగ్గారం / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 28 :**యంఆర్పి కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ పేద ప్రజలను దోచుకుంటున్న గోపులాపూర్ లోని “శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ( జెటిఎల్ 042 ) ను సీజ్ చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు బుగ్గారం విడిసి, ఎండిసి ల ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బుగ్గారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు.ఈ వైన్స్ ద్వారా మండలంలోని 11 గ్రామాలలో గల బెల్ట్ షాప్ లకు అక్రమంగా, నాణ్యత లేని నాసిరకం - కల్తీ మద్యంను, ఎంఆర్ పి కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి దుకాణం యొక్క మద్యం లైసెన్స్ రద్దు చేయాలని, లైసెన్స్ దారు నిపై, లీజ్ కు తీసుకున్న మద్యం దలారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసు కోవాలని కోరారు. స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుం టున్నారని ఆయన ఆరోపించారు. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులకు హెూల్ సేల్ ధరలకు మద్యం ఇవ్వాల్సింది పోయి వారికి ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు అనగా క్వార్టర్ సీసాకు రూ.10, బీరు కు రూ.10, హాఫ్ సీసా కు రూ.20, ఫుల్లు సీసా మద్యం కు రూ.40 చొప్పున అధిక ధరలకు మద్యం ను - స్టిక్కర్ వేసి విక్రయిస్తున్నారని తెలిపారు.బెల్ట్ షాప్ ల వారు వారి లాభం కోసం క్వార్టర్ సీసాకు రూ.20, బీరు కు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున అధిక ధరలతో మండల వ్యాప్తంగా మద్యం ప్రియులను దోచుకోవడం జరుగుతోందన్నారు.

**మండల వ్యాప్తంగా ఇలా...**

రోజుకు వేలల్లో - నెలకు లక్షలల్లో - ఏడాదికి కోట్లల్లో ఈ దోపిడీ జరుగుతోందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతే కాకుండా వైన్స్ యజమానులు, లీజు కు తీసుకున్న మద్యం దళారులు భారీ వాహనాలలో అధికారుల కంటే ఎక్కువ స్థాయిలో బెల్ట్ షాప్ ల వద్దకు వచ్చి ఆకస్మిక తనిఖీల పేరుతో సోదాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సోదాల్లో ఆయా బెల్ట్ షాప్ లలో విక్రయిస్తున్న మద్యం సీసాలు మావేనా ....! కాదా....! అని నిర్ధారించుకుంటూ ఒకవేళ ఎవరి వద్దనైనా ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం సీసాలు దొరికితే సంబంధిత అధికారులకు పట్టించి తగు చర్యలు కూడా తీసుకుంటామని బెదిరింపులకు, భయ భ్రాంతులకు, ఇతర విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బెల్టు షాప్ దారులు వాపోతున్నట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులు భారీ వాహనాలలో వచ్చి నిర్వహించే ఈ తనిఖీలతో ఆయా గ్రామాల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనలకు గురి కావడం జరుగుతుందన్నారు. ఈ వైన్స్ ద్వారా లభించే మద్యం కు, ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం కు నాణ్యతలో చాలా తేడా ఉంటుందని, గోపులాపూర్ వైన్స్ లో లభించే మద్యం మొత్తం కల్తీగా, నాసి రకంగా ఉంటుందని మద్యం ప్రియులు వాపోతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.

**నీతి - నిజాయితీగా, న్యాయంగా, ధర్మ బద్ధంగా కొనసాగుతున్న...**

బుగ్గారం విడిసి, యండిసి ల న్యాయ పోరాటంకు అధికారులు సహకరించి బాధ్యులైన వారందరిపై తగు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను, ఇతర ఉన్నతాధికారులను కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు దసర్తి పూర్ణ చందర్, యాదవ సంఘం అధ్యక్షులు పరుమాల సత్తయ్య, పరుమాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ కల్లు కంపౌండ్ మాది ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా పన్ను కడుతున్నాం



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 28 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ దుండిగల్ గ్రామం లో గత వంద సంవత్సరా ల నుండి కల్లు కాంపౌండ్ నడిపిస్తున్నాం దుండిగల్ గ్రామమం గ్రామపంచాయతీ ఉన్నప్పుడు సర్పంచ్ మరియు గ్రామ గౌడ్ సంగం పెద్దలు గ్రామ నాయకులు సమక్షంలో కల్లు కంపౌండ్ కు గాను 350 గజాల విస్తీర్ణ తో భూమీ కేటాయించడం జరిగింది అప్పటి నుండి దీనిపై దుండిగల్ గ్రామం గౌడ్ సంగం 250 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారుల వత్తిడి తో గడిచిన 20 సంవత్సరా ల నుండి పన్నులు చెల్లెస్తున్నాము. కొంతమంది ఇది చూసి ఓర్వలేక దీనిపై రాధాతం చేస్తున్నారు అని దుండిగల్ గ్రామం గౌడ్ సంఘ పెద్దలు చెప్పడం జరిగింది. ఇపుడైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కల్లు కంపోండ్కి సంబంధించిన అధికారాలు మాకు ఈ స్థలం కేటాయించాలి అని కోరిన గౌడ్ సంఘం నాయకులు మధు గౌడ్ యాషికి ని మరియాద పూర్వకంగా కలిసి వివరంగా అందచేశారు ఈ కార్యక్రమం లో దుండిగల్ గౌడ్ సంఘం నాయకులు యల్.నర్సింగ్ గౌడ్, యల్. బిక్షపతి గౌడ్, టి. పాండు గౌడ్, బి. లింగం గౌడ్, జీ పాండురంగం గౌడ్, ఏ. శివుడు గౌడ్, యస్. కుమార్ గౌడ్, ఇ. శ్రీనివాస్ గౌడ్, బి.నర్సింగ్ గౌడ్, బి. రాజు గౌడ్, ఏ. యల్లయ్య రాజ్ గౌడ్, ఏ. శ్రీధర్ గౌడ్, యల్. అరుణ్ గౌడ్ మరియు ఊరి పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ అడ్డమీది కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితం గా, బిపి, షుగర్, కిడ్నీ, లివర్, లాంటి పదహారు రకాల చికిత్స పరీక్షలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రవిసింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు కి హెల్త్ కార్డ్స్ చేయించడం జరిగింది.. అలాగే ఆరు నెలలకు ఒకసారి చెక్ చేయించుకోవాలని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని బీపీ, షుగర్, ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ప్రతి ఒక్క కార్మికుడు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రెటరీలు, కోశాధికారులు, ఆర్గనై జర్స్, అడ్వైజర్స్, మరియు కమిటీ సభ్యులు, మహిళలు, వృద్ధురాలు, వితంతువులు, వికలాంగులు, అదేవిధంగా అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొనడం జరిగిందని అలాగే నిత్యం కార్మికులతోనే ఉంటూ భవన నిర్మాణ కార్మికులు ఏలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉండాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాని తెలిపారు ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్న లేబర్ ఆఫీస్ డాక్టర్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ భూమిలో పార్క్ ను ఏర్పాటు చెయ్యండి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్లో ప్రజలకు ఉపయోగపడే విదంగా జగద్గిరిగుట్టలోని 348/1లొ ఉన్న ప్రభుత్వ భూమిలో పార్కు ను ఏర్పాటు చెయ్యాలని నేడు ప్రజవాని సందర్బంగా గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని,కాని అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్లోని రాజీవగృహకల్ప లో, పోలీస్ స్టేషన్ పక్కన,ఎదురుగా, అదేవిధంగా హెచ్ ఏం టి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉందని వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల నాయకులు శేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి మృతదేహం లభ్యం



**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 28 :**జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని విట్టంపేట గ్రామ శివారులోని వరద కాలువలో గల్లంతైన డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి ఆదివారం మద్యం మత్తులో ఈతకు కొట్టడానికి వెళ్లి గల్లంతు అయిన విషయం తెలిసిందే. కాగా సోమవారం ఉదయ్ కిరణ్ రెడ్డి మృతదేహం లభ్యం అయ్యింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపివో వ్యవస్థ కల్గి ఉండాలి







**పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి**

**ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి**

**క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీస్ స్టేషన్కి హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయాలని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయబ్రాం తులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించా లన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పిడీఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు.

**పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విపివో వ్యవస్థ కల్గి ఉండాలి....**

ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. %ఖూ% లు ప్రతి గ్రామని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు.

**విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు...**

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, మరియు డిసిఆర్బీ, సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, మరియు ఎస్.ఐ లు,డిసిఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల అదనపు కలెక్టర్గా బిఎస్ లత - అదనపు కలెక్టర్ రాంబాబు బదిలీ



**జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సూర్యాపేట జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 70 మంది రెవెన్యూ అధికారుల బదిలీలు కాగా అందులో 24 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 46 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హెూదా కలిగి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాంబాబును సూర్యా పేట అదనపు కలెక్టర్ బదిలీ చేసిన ప్రభుత్వం అక్కడ పనిచేస్తున్న అదనపు కలెక్టర్ బిఎస్ లతను జగిత్యాలకు బదిలీ చేశారు. బిఎస్ లత గతంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు. కాగా కోరుట్ల ఆర్డిఓగా జివాకర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షునిగా వంశీ నియామకం



**జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** హైదరాబాదులో బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగంపేట గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుల దుండగుల వంశిని జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. బీసీల సంక్షేమానికి పునరుద్ధరణకు వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ న్యాయం చేయాలని సూచించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ నీలం వెంకటేష్ సూచన మేరకు దండాల వంశీని జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ నియామక పత్రం అందజేశారు.

## మా పరిధి వరకు మేము భిక్షాటన చేస్తాము

### వేరే వర్గం వారు మా పరిధిలోకి రాకుండా చూడాలి

### ఒక వర్గానికి చెందిన హిజ్రాలు సీపీ ఆఫీస్ ,

### రూరల్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలను అందజేత



**ఖమ్మం ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** హిజ్రాలు అయినా మేమందరం కలిసి గత కొన్ని నెలల క్రితం కొన్ని నియమా నిబంధనలు పెట్టుకున్నాం . ఖమ్మం సిటీలో కొంతమంది మరి కొంతమంది పల్లెటూరులో తిరగాలని . ఆ రూల్స్ ను ఖమ్మం సిటీలో తిరిగేవారు అతిక్రమించారు . మేము బిక్షాటన చేయడానికి పల్లెటూరు వెళ్లిన అనగా ముదిగొండ , నేలకొండపల్లి . ఆ ఊరు కూడా మావేనని మాపై ఇంకొక వర్గం దౌర్జన్యం చేస్తున్నారని మాపై బెదిరింపులకు పాల్పడుతూ మనిషికి 10,000 చొప్పున డిమాండ్ చేస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీస్ స్టేషన్ మరియు సిపి ఆఫీసులో వినతి పత్రాన్ని ఇచ్చారు . మా పరిధి వరకు మేము భిక్షాటన చేస్తాము . వేరే వర్గం వారు మా పరిధిలోకి రాకుండా చూడాలని ఖమ్మం సిటీ లో తిరిగే హిజ్రాల వల్లన మాకు ప్రాణహాని ఉందని కావున వారి నుండి రక్షణ కల్పించాలని ఒక వర్గం కోరారు . ఈ కార్యక్రమంలో కే.తనుశ్రీ , జి.శ్రీవల్లి , బి.తులసి పి.సిరి , డి.దుర్గ , వి.సాయి పల్లవి , వై.ప్రసన్న , ఎం.మీనా , ఎస్.కె నికిత , డి.సౌమ్య , బి.వినీత , వి.యశ్వంతి చారి , బి.నిత్య తదితరులు పాల్గొన్నారు .

## ఇద్దరు మట్కా రాయుళ్ళ అరెస్ట్

**ఆదిలాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో సోమవారం నాడు బైల్ బజార్ యందు ఇద్దరు వ్యక్తులు షేక్ హరీష్,జాదవ్ అశోక్ లు మటక ఆడుచుండగా ముందస్తు సమాచారం మేరకు వెళ్లి పట్టుకొని వారినీ విచారించి వారి వద్ద గల 14550/- లను స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేయనైనదని ఇచ్చోడ ఎస్.ఐ. ఏ.తిరుపతి తెలిపారు.

## ప్రమాదకరంగా మారిన మేడిపల్లి వార సంత






**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** మేడిపల్లి మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాలు భీమారం మండల కేంద్రంలోని ప్రజలు నిత్యం వేలాది మంది మేడిపల్లి గుండా నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు ఇరుకుగా ఉన్న రోడ్ల వల్ల ఇబ్బందులు పడుతూనే చాలా కాలం నుండి కాలం వెళ్లదీస్తున్నారు అందులో మళ్లీ సోమవారం రోజున మేడిపల్లి నేషనల్ హైవే రోడ్డు మీద గ్రామపంచాయ తీ ఆవరణలో బస్టాండ్ దగ్గర సోమవారం రోజున జరిగే వారాంతపు సంత మార్కెట్లో జనాలు చుట్టుపక్కల గ్రామాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో నిత్యవసర వస్తువులు కూరగాయలు కొనుక్కోవడం కోసం మేడిపల్లి మండల ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు వేలాదిమందిగా వస్తుంటారు దీంతో వాహన చోదకులు మరియు గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి. హైవే రోడ్డుని ఆనుకొని స్టాళ్లు పెట్టడం వల్ల ప్రజలు మొత్తం రోడ్లపై గుమ్మిగుడి రహదారి వెంట ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటుంది ఇదిలా ఉండగా మేడిపల్లి నుండి భీమారం వరకు డబల్ రోడ్డు మంజూరైనప్పటికీ కొండాపూర్ భీమారం మేడిపల్లి గ్రామాల్లో రోడ్డు విరుకుగా ఉండటం వల్ల కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి కొన్ని సమయాల్లో ఆంబులెన్సులు వెళ్లడానికి కూడా వీలు లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది భీమారం నుండి మేడిపల్లి వరకు అంబులెన్స్ లో ఉన్న మనిషి ప్రాణాలు ఉంటాయో పోతాయో అన్న భయంతో బిక్కుబిక్కు అనుకుంటూ ప్రయాణిస్తున్నారు అయినప్పటికీ మేడిపల్లి కొండాపూర్ భీమారం గ్రామాల్లో డబల్ రోడ్డు పనులు మాత్రం అలాగే ఉండిపోయాయి అధికారులను అడిగితే గ్రామపంచా యతీ తీర్మానం లో జాప్యం వల్ల నిలిచిపోయిందని అంటున్నారు. అలాగే వారం వారం జరిగే ఈ వార సంత వల్ల చాలా ప్రమాదాలు ఏర్పడుతున్నాయి దీనిపై అధికా రులు దృష్టి పెట్టి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పలువురు గ్రామస్తులు వర్తకులు అభిప్రాయపడుతున్నారు.

# కార్పొరేషన్ వద్దు పంచాయతీ ముద్దు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** సుజాతనగర్ మండలం లో చింతలపూడి సత్యం భవన్ లో బచ్చలకూర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీని కార్పొరేషన్ ప్రతిపాదన చేసిందని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ వేలాది మంది వ్యవసాయ కూలీల ప్రాంతమని అర్బన్ ప్రాంతంగా ఇంకా అభివృద్ధి చెందలేదని ఇప్పటికే సుజాతనగర్లు పెరిగిన రేట్లతో భూముల ధరలు చుక్కలు అంటుతున్నాయని కొద్ది మంది అభివృద్ధి కి ఈ ఒక్క కార్పొరేషను తీసుకొస్తున్నారని సుజాతనగర్ ఉమ్మడి మండలం మొత్తం కూడా సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ మొత్తం గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు కలిగిన ప్రాంతంగా ఉందని పేపరు మీద లెక్కలకే పై మెరుగులకే మండల కేంద్రం కొంత మేరకే ఆస్థాయి ఉందని సుజాతనగర్ మండల కేంద్రం ఇంకా గ్రామీణ ప్రాంతమైన సుమారు 1000 మంది కూలీలు మండల కేంద్రంలో అనుకొని ఉన్నారని ఎవరి ప్రయోజనాలను ఆశించి ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం ఈ యొక్క కార్పొరేషను ప్రతిపాదన తీసుకొస్తున్నారని ఈ యొక్క ప్రతిపాదన కార్పొరేషన్ ప్రతిపాదన ఉపసంహరించుకోకపోతే సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ ప్రజలను అఖిలపక్ష నాయకుల్లో కలుపుకొని వ్యవసాయ కూలీలను రైతులను అంది వర్గాల ప్రజలను కుల సంఘాలను అన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడతం అని కచ్చితంగా కార్పొరేషన్ ప్రతిపాదన ఉపసంహరించు కోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యు కాత్రాల తిరుపతిరావు కొండ కృష్ణ నల్లగొపు పుల్లయ్య బాలు వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 58,59 లబ్దిదారుల సమస్యలను పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** కుత్బుల్లాపూర్ దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 120లో సుమారు 3000లకు పైగా నిరుపేద కుటుంబాలు గదులను నిర్మించుకొని గత 20ఏళ్ళ నుండి ఇక్కడ నివాసం ఉంటున్నాయి. రోజువారీ కూలీపనులు చేసుకుంటూ ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన తరువాత అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం 2015లో జివో58 59 కింద అవకాశం ఇవ్వడంతో వారు దరఖాస్తు చేసుకు న్నరు లబ్దిదారులను ఎంపిక చేసి జివో 58 కింద ఇండ్ల పట్టాలు మంజూరు చేయడంతో పాటు, జివో59కింద రిజిస్ట్రేషన్లు చేయడం జరిగింది. మరోసారి 2023లో సైతం జివో58 పట్టాలు మంజూరు చేయడంతో, జివో 59ల కింద రిజిస్ట్రేషన్లు చేశారు. అయితే జివో 59 కింద దరఖాస్తు చేసుకున్న కొందరూ ప్రభుత్వం విధించిన రుసుము మొత్తం చెల్లించినప్పటికి వెబ్సైట్ రావడం లేదని రిజిస్ట్రేషన్లు చేయలేకపోయారు. జివో 58 లబ్దిదారులు గతంలో నిర్మించుకున్న ఇండ్లు శిథిలావస్తకు చేరుకున్నా యి. ఇండ్లను పునర్నించుకుంటుండగా కిందిస్థాయి రెవిన్యూ సిబ్బంది అడ్డకుంటున్నారు. వాళ్లకి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టాలను తీసుకొని రెవన్యూ కార్యాలయంకు వెళ్ళగా వెబ్సైట్ రావడం లేదు అని పేర్కొంటున్నారు దీంతో ఇబ్బందులు పడుతున్నాము జివో 59 లబ్దిదారులు కొందరూ 200గజాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న తరుణంలో వారి ఇంటి నిర్మాణం 80గజాలలో ఉంది మిగతా 120గజాలలో నిర్మాణం చేపడుతుండగా ఇది ఖాళీ ఉంది దీనికి జివో59 ఉండదు అని రెవిన్యూ కిందిస్థాయి రెవిన్యూ సిబ్బంది నిర్మాణాలను అపి కూల్చివేస్తున్నారు మేము 200గజాలకు రుసుము చెల్లించి రెగ్యూలరైజ్ చేసుకున్నాము ఆర్థిక పరిస్థితులు అనుకూ లించకపోవడంతో ఇన్నిరోజులు మిగతా స్థలం నిర్మాణం చేసుకులేదు అని తెలుపుతూ దృవపత్రాలను రెవిన్యూ కార్యాలయంకు తీసుకొని వెళ్ళగా వెబ్సైట్ లేదు మేము ఏం చేయాలి అంటున్నారు జివో58, జివో59లకు సంబంధించి వెబ్సైట్ రాకపోవడం కిందిస్థాయి సిబ్బందికి వరంగా మారింది. వెబ్సైట్ రాకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న కిందిస్థాయి సిబ్బంది వారికి సహకరించక పోవడంతో ఆన్లైన్లో చెక్చేసుకొని రావాలి అంటూ నిర్మాణాలను అడ్డకుకోవడంతో అసలైన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాకు ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలు, రెగ్యూలరైజేషన్ చేసిన ప్రతాలు ఉన్నాయి. వారివి నిజమైనవా నకీలీవా అని నిర్ధారిం చాల్సింది ఎవరు. ఉన్నాధికారులు జారీ చేసినవి కిందిస్థా యి సిబ్బంది చెపితేనే చెల్లుబాటు అవుతుందా. నిర్ధారణ చేసే అధికారం కావలికార్లకు ఉంటుందా. వెబ్సైట్ రాక పోవడాన్ని అవకాశంగా చేసుకున్న వారి స్వార్థం కోసంపై అధికారులను తప్పుదోవ పట్టిస్తుండడంతో అసలైన లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలియ చేశారు బాధితుడు.



# రిజర్వేషన్ల ధమాషా ఖరారుపై బహిరంగ విచారణ








**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 28 :** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషా ను ఖరారు చేసే అంశం బహిరంగ విచారణ ను సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఉమ్మడి జిల్లాకు సంబంధించి బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమల గిరి సురేందర్, బాలలక్ష్మి బృందంతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, కుల సంఘ నాయకులు, ఎన్జీవో లు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కుల సంఘాల నాయకులు, ఎన్జీవో లు, ప్రజాప్రతినిధులు వ్రాతపూర్వకంగా సమర్పించిన అభిప్రాయాలు, అభ్యర్థన లను కమిషన్ కు వెల్లడించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ వారు వెల్లడించిన అభిప్రా యాలలో గ్రహించిన విషయాలు ముఖ్యంగా విద్య సామజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ పై సూచనలు చేయడం జరిగిందనీ, ఈ సందర్భంగా 90 రిప్రెజెంటేషన్ లు స్వయంగా స్వీకరించడం జరిగిందన్నారు. కుల సంఘా లు, ప్రజలు ఏవైనా సూచనలు, సలహాలు ఇవ్వాలనుకుంటే వచ్చే నెల 13 వ తేదీ 5.00 గంటల లోగా బిసి కమిషన్ కార్యాలయం, ఖైరతాబాద్ జలమండలి, 4 వ అంతస్తులో నేరుగా గాని, పోస్ట్ ద్వారా గాని అందజే యవచ్చని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా తెలంగాణాలో సమగ్రంగా అన్ని కులాల సర్వే, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి సర్వే నిర్వహించడం జరుగుతుందనీ. తెలంగాణాలో మొత్తం జనాభాలో బిసిలు ఎంత మంది ఉన్నారు. ఆ దామాషా లో బిసి కమిషన్ పర్యవేక్షణలో ముఖ్యమంత్రి ప్లానింగ్ కమిటీకి బాధ్యతలు అప్పగించడం జరిగిందనీ , బిసి కమిషన్ లో ఒక నమూనా ప్రశ్న పత్రాన్ని తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ నుండే శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందని, రిజర్వేషన్లు ఖరారు చేసే ముందు పది జిల్లాలలో ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందని, ప్రజల అభిప్రా యాలను సేకరించే దిశలో మొదటగా ఆదిలాబాద్ ను ఎంచుకోవడం జరిగిందని అన్నారు. కుల సంఘాలు సమర్పించిన రిప్రెజెంటేషన్ లో ఏబీసీడీ లలో మార్పులు చేయాలనీ, 42 శాతం రిజర్వేషన్ కావాలని, స్థానికంగా క్షేత్ర స్థాయిలో బిసి సంఘాలు ఎంత మంది ఉన్నారో కుల సంఘాల వారు సర్వే కు వచ్చినపుడు సమగ్రంగా సమాచారం సేకరించాలి. సర్వే సమగ్రంగా ఇంటింటికి ఎన్యుమరేటర్లు వెళ్లి సమాచారాన్ని సేకరించడం విజయవంతం కావాలంటే పాత్రికేయుల సహకారం అందించాలని, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి శ్రద్ధ వహించిన కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ లు, వివిధ సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర బిసి కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్ని సంఘాల నుండి వారి అభిప్రాయాలను, సలహాలను సేకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం అంత క్రమ పద్దతిలో, రిజిస్ట్రేషన్ అయిన తర్వాత ప్రతి ఒక్కరి దగ్గరి నుండి ఆరు సెట్లు తీసుకోవడం జరిగిందని అన్నారు. వీడియోగ్రఫి తో కమిషన్ కు నివేదిక సమర్పించడం జరుగుతుందని అన్నారు. సమగ్ర సర్వే నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా నుండి మాస్టర్ ట్రైనర్ లు ఈ రోజు హైదారాబాద్ లో శిక్షణ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామలా దేవి, వేణు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజలింగు, ఆర్డీవో వినోద్, ఎమ్మార్వో, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నీటుగా.. స్వర్గానికి దీటుగా!

చిందరవందరగా ఉన్న గది, డెస్క్, ఆఫీస్.. మనసునూ చిందరవందర చేస్తాయి అంటున్నారు భారతదేశపు మొట్టమొదటి కాన్‌మరీ సర్టిఫైడ్ మాస్టర్ కన్సల్టెంట్ గాయత్రి గాంధీ. ఇంటిని, ఇంటితోపాటు జీవితాన్ని తీర్చిదిద్దుకునే పాశ్చాత్య కళ పేరే.. కాన్‌మరీ. 'ఇష్టమైన పనిని వృత్తిగా ఎంచుకుంటే కష్టపడాల్సిన పనే ఉండదు' అని చెబుతారామె. గాయత్రి జీవన విధానమూ ఇదే. గాయత్రి సకలకళా వల్లభురాలు. జైపూర్‌లో పుట్టిపెరిగారు. మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశారు. థియేటర్ ఆర్ట్స్‌లో నైపుణ్యం ఉంది. ఫిల్మ్ ఎడిటింగ్ మెలకువలు తెలుసు. డిస్కవరీ చానల్‌లో కీలక హోదాలో పనిచేశారు. ఇవేవీ ఆమెకు పెద్దగా సంతృప్తిని ఇవ్వలేదు.



ఇంటిని, ఆఫీసును, డెస్కును.. ప్రతి వస్తువును, ప్రతి అరను పొందికగా సర్దుకోవడం ఎలాగో చాలామందికి తెలియదు. కొని పడేయడమే వాళ్లకు ఎరుక. దీంతో అప్పటికే కొన్నవి, ఇప్పుడు కొన్నవి, ఎవరో ఇచ్చినవి, ఎవరికోసమో తెచ్చినవి, పాతబడినవి, చిరుగులు పడినవి, శిథిలమైనవి, చెదపురుగుల పాలైనవి, దుమ్ములో మునిగి తేలుతున్నవి, ధూళిలో స్నానం చేస్తున్నవి.. ఇలా రకరకాల పుస్తకాలు, బట్టలు, సామాన్లు గదినంతా ఆక్రమిస్తాయి.

మనం పడుకునేచోటు, కూర్చునేచోటు, పని చేసుకునేచోటు.. ఎంత శుభ్రంగా ఉంటే మనసుకు అంత హాయి. కాబట్టే, 'చక్కగా సర్దిన ఇల్లు స్వర్గంతో సమానం' అంటారు గాయత్రి. ఉదాహరణకు.. లక్షలు పోసి నెక్లెస్ కొంటారు. ఏదో ఫంక్షన్‌లో అలంకరించుకోవాలని అనుకుంటారు. సమయానికి దొరకదు. ఒకవైపు ముహూర్తం మించిపోతూ ఉంటుంది. మరోవైపు ఎవరైనా దొంగిలించారా అనే భయం. దీంతో బీపీ పెరుగుతుంది. జీవిత భాగస్వామి మీద అరిచేస్తారు. ఆ తొందర్లో విలువైన గాజు పాత్ర చేజారి ముక్కలు అవుతుంది. మొత్తానికి నెక్లెస్ దొరికినా..

ఆరోగ్యం దెబ్బతింటుంది, బంధాలకు బీటలుపడతాయి. చక్కగా సర్దుకోవడం తెలిసి ఉంటే.. ఎక్కడ ఉండాల్సిన నెక్లెస్ అక్కడే ఉండేది కదా! ఇటీవల ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో గాయత్రి గాంధీ 'లెట్స్ స్పార్క్ జాయ్' పేరుతో ఓ సెషన్ నిర్వహించారు. అపరిశుభ్రత ఉన్నచోట నెగెటివ్ శక్తి (భారతీయత ప్రకారం.. అలక్ష్మి) తిష్టవేస్తుంది. శుభ్రంగా, చక్కగా సర్దిన ఇల్లు సాక్షాత్తు లక్ష్మీ నివాసమే. గాయత్రి అభి ప్రాయమూ ఇదే. 'అవసరం లేనివి వదిలించుకుని, అవసరమైనవి దాచుకోండి'.. అనేది కాన్‌మరీ మూల సూత్రం. ఈ జపనీస్ కాన్‌మరీ కళపై గాయత్రి అంతర్జాతీయ నిపుణుల దగ్గర శిక్షణ పొందారు. కార్పొరేట్ కంపెనీలకు, కుబేర కుటుంబాలకు సలహాదారుగానూ ఉన్నారు.

# ఆ నొప్పి ఎందుకు?



నమస్తే డాక్టర్. నా వయసు 41 సంవత్సరాలు. ఇద్దరు పిల్లలు. ఇటీవల నెలసరి ముందు రోజుల్లో రొమ్ములు విపరీతంగా నొప్పి చేస్తున్నాయి. నడిచినా, ఏదైనా తగిలినా తట్టుకోలేకపోతున్నా. రాత్రిపూట కూడా బ్రా వేసుకుని పడుకోవాల్సి వస్తున్నది. నా సమస్య ఏమిటి? ఎందుకిలా జరుగుతున్నది?

నెలసరికి ముందు వక్షోజాల్లో నొప్పి, రొమ్ములు బరువు చేయడంలాంటి సమస్య చాలా మందిలో కనిపిస్తుంది. దీన్ని 'ప్రీ మెన్‌స్ట్రువల్ మాస్టా ల్జియా'గా పిలుస్తారు. ఒక వయసు వచ్చాక అండం విడుదల సమయంలో వెలువడే ప్రొజెస్టిరాన్ హార్మోన్ ఈ నొప్పికి కారణం. ముప్పైలు దాటిన స్త్రీలలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. శరీర తత్వాన్ని బట్టి కొందరిలో నెలసరికి ముందు, మరికొందరిలో తర్వాత, ఇంకొందరిలో రెండు నెలసరుల మధ్య ఈ నొప్పి ఉంటుంది. అయితే ఇది క్యాన్సర్ వ్యాధికి గుర్తేం కాదు. పెద్దగా భయపడనక్కర్లేదు. నొప్పి మరీ ఎక్కువైతే గైనకాలజిస్టును సంప్రదించండి. నలభైలలో ఉన్నారు కాబట్టి, సోనోమామోగ్రామ్ పరీక్ష చేయించుకుంటే ఇంకా మంచిది.

**డాక్టర్ పి. బాలాంబ**
**సీనియర్ గైనకాలజిస్ట్**

# గ్లామర్‌కు.. కృత్రిమ గ్రామర్!

కొందరిది జిడ్డు చర్మం. కొన్ని మొహాలకు బ్లాక్‌స్పాట్స్. అన్నీ బావుంటే సిన్ ఎలర్జీ.వందలాది సమస్యలు. వేలాది సౌందర్య ఉత్పత్తులు. ఆకర్షణీయమైన ప్యాకింగ్,ఊదరగొట్టే మార్కెటింగ్, సెలెబ్రిటీ ఎండార్స్‌మెంట్. దీంతో ఎంపిక ఓ సమస్యగా మారుతున్నది. కొన్నిసార్లు ప్రాణాంతకమూ అవుతున్నది. కృత్రిమ మేధ వంటి ఆధునికటెక్నాలజీతో ఈ సమస్యకు పరిష్కారం కనిపెట్టారు 'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' కో-ఫౌండర్ వైష్ణవీ రెడ్డి. అందం కంటే ఆరోగ్యకరమైన చర్మమే చాలా ముఖ్యమని భావిస్తారు వైష్ణవీ రెడ్డి. తను హైదరాబాద్‌లో పుట్టి పెరిగారు. యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో విద్యాభ్యాసం తర్వాత.. డేటా, బిజినెస్ ఎనలిటిక్స్‌కు సంబంధించిన సంస్థల్లో ఉద్యోగం చేశారు. మంచి జీతం. మంచి హోదా. మూడేళ్ల తర్వాత హైదరాబాద్‌లోని ఐఎస్‌బీలో అవకాశం వచ్చింది.. అప్పటికే స్టార్టప్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్, ఉద్యోగాలు చేసిన అనుభవం ఉంది తనకు. కాబట్టే, అకడితో ఆగిపోలేదు. ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. అప్పుడే, సౌందర్య సాధనాల గురించి అచ్చంగా తనలానే ఆలోచించే ఆర్తీ రేణు తారసపడ్డారు. ఐఎస్‌బీ ఆవరణలో మొదలైన స్నేహం.. బ్యూటీకేర్ టెక్ ప్లాట్‌ఫాం రూపకల్పన దిశగా ఆ ఇద్దరితో అడుగులు వేయించింది.

**వినూత్న వేదిక :** బ్యూటీకేర్ వ్యాపారం ఊహించని స్థాయికి చేరింది. దేశీయంగా 28 వేల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే రెండేళ్లలో మారెట్ రెండింతలు పెరిగి 40 బిలియన్ డాలర్లకు చేరడం ఖాయం. దీనికితోడు అంతర్జాతీయ బ్రాండ్లు చొచ్చుకొస్తున్నాయి. ఆ అపరిమిత అవకాశాలే.. ఆ ఇద్దరినీ ఏఐ ఆధారిత బ్యూటీకేర్ టెక్ సంస్థ 'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' నెలకొల్పేలా చేసింది. 2020లో మొదలైన స్టార్టప్ జర్నీ.. ప్రస్తుతం దేశీయంగా 50వేల మందికి సౌందర్య సాధనాల పట్ల సమాచారాన్ని అందిస్తున్నది. మరో ఆరు నెలలలో లక్ష మందికి చేరువకానుంది. అందరిలా క్రీమ్‌లు, లోషన్‌లు తయారు చేయడమో, డెర్మటాలజీ సేవలు అందించడమో కాకుండా.. సౌందర్య సాధనాలను టెక్నాలజీ ఆధారంగా ఎంపిక చేసుకునే వినూత్న వేదికను ఆవిష్కరించారు. ఏ రకం చర్మానికి ఎలాంటి క్రీమ్స్ వినియోగించాలి? మన్నికైన ఉత్పత్తులను ఎంచుకోవడం ఎలా? వాటి పనితీరుకు కొలమానం ఏమిటి? దుష్ప్రభావాలు ఏమైనా ఉన్నాయా? .. తదితర సందేహాలకు సమాధానాలు అందించే వేదికను సిద్ధం చేశారు. డేటా ఎనలిటిక్స్‌తోనే ఇదంతా సాధ్యం అవుతున్నది.

**ఎలా పనిచేస్తుందంటే...** కృత్రిమ మేధ ఆధారిత టెక్నాలజీతో పనిచేసే.. ద్వారా చర్మ లక్షణాలు, ఆరోగ్య వివరాలు, పేరు, వయసు, దీర్ఘకాలిక రుగ్మతలు తదితర వివరాలను ముందుగా నమోదు చేసుకోవాలి. అకడే, తాము వాడాలనుకుంటున్న ఉత్పత్తులను పేరొనాలి. ఆ వివరాలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా విశ్లేషించి.. అందుబాటులో ఉన్న అత్యుత్తమమైన ఉత్పత్తులు, వాటి ధరలతోపాటు సమగ్ర



సమాచారాన్ని బ్యూటీకేర్ టెక్ ప్లాట్‌ఫామ్ 'అన్‌స్వీటెన్డ్..' మన ముందు ఉంచుతుంది. దీనివల్ల వాణిజ్య ప్రకటనల వలలో పడిపోయే ప్రమాదం ఉండదు. పారితోషికాల కోసం వీడియోలు, ఫొటోలు షేర్ చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల బెడద తప్పుతుంది. ఎంపిక శాస్త్రీయంగా, సులభంగా ఉంటుంది. డబ్బు వృథాను అరికట్టవచ్చు. దుష్ఫలితాలను దూరంగా ఉంచవచ్చు. చర్మ సౌందర్యానికి సంబంధించి నిపుణుల సలహాలు కూడా పొందవచ్చు. గర్భిణుల విషయంలో మరింత జాగ్రత్తగా సూచనలు ఇస్తారు. స్థానిక వాతావరణ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుం టారు. అదనంగా కస్టమర్స్ రేటింగ్ ఉంటుంది. విదేశీ పెట్టుబడులు'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' ప్రారంభించిన రెండేళ్లలోనే విదేశీ పెట్టుబడులను సైతం ఆకర్షించింది. ఓ సింగపూర్ సంస్థ 5 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టింది. ఇప్పటివరకు సిన్‌కేర్ సేవలను మాత్రమే అందిస్తున్నా.. హెయిర్, బాడీ కేర్, వెల్‌నెస్, సప్లిమెంట్స్‌కు పెరుగుతున్న ఆదరణ కారణంగా ఆ వైపుగానూ అడుగులు పడుతున్నాయి. మెట్రో నగరాలతోపాటు ఓ మోస్తరు పట్టణాలకూ చేరువ కావాలన్నది తక్షణ ప్రణాళిక. రెండేళ్లలో మరింత దూకుడుగా అడుగులు వేస్తామని వైష్ణవి వివరించారు. ఈ వేదిక నైతికతతో కూడిన వ్యాపారానికి ప్రాధాన్యం ఇస్తుంది. జంతువులపై పరీక్షించిన ఉత్పత్తులకు ఇక్కడ చోటు ఉండదు. హానికర రసాయనాల మోతాదు ఎక్కువైనా సిఫారసు చేయదు.

**స్టార్టప్స్‌కుహైదరాబాద్ బెస్ట్...** 'బెంగళూరు తరహా ఇండస్ట్రీ ఎకో సిస్టం ఒక్క హైదరాబాద్‌లోనే ఉంది. ఎన్నో భారతీయ కంపెనీలు, అంతర్జాతీయ దిగ్గజాలు ఈ నగరం వేదికగా కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. టీ హబ్, వీ హబ్ వంటి వేదికలు స్టార్టప్ కల్చర్ పెరిగేందుకు కృషి చేస్తున్నాయి. అదేవిధంగా బ్యూటీ కేర్ రంగంలోనూ హైదరాబాద్ వృద్ధి చెందుతున్నది. అందుకే హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను విస్తరిస్తున్నాం.

ప్రతి సవాలూ మనకు ఒక అవకాశమే అని నమ్ముతాన్నేను. అందుకే, ఆంత్రప్రెన్యూర్‌షిప్ జర్నీలోని ప్రతి మజిలీ నాకు ఆనందాన్ని ఇస్తున్నది' అంటారు వైష్ణవీ రెడ్డి.

# వావ్.. లాభాల చాకిరేవ్



చాకిరేవులో బట్టలు ఉతికితే మురికి వదులుతుందేమో కానీ, పెద్దగా కాసులు రాలవు. తమ దగ్గర ఫ్రాంచైజీ తీసుకుంటే జీవితం కొత్త బట్టల్లా మెరిసిపోవడం ఖాయమని భరోసా ఇస్తున్నారు గుంజన్ తనేజా. 'ఫ్రాంచైజీలంటే బట్టల కొట్లు, కాఫీ షాపులు, ఎలక్ట్రానిక్ దుకాణాలు మాత్రమే అనుకునేరు. బట్టలు ఉతికేందుకూ ఫ్రాంచైజీ ఉంది. మీరే తీసుకోండి. లాండ్రీ బిజినెస్‌లో అడుగుపెట్టండి' అంటున్నారు తనేజా. ఈ అమ్మాయి స్థాపించిన 'యూక్లీన్ లాండ్రీ సర్వీస్'కు ఇప్పటికే బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. ఆతిథ్యరంగంలో అపార అనుభవం ఉన్న అర్ణబ్ సిన్హాతో కలిసి ఈ ప్రయోగం చేశారు తనేజా. యూక్లీన్ మొదలుపెట్టే నాటికి ఈ తరహా ఫ్రాంచైజీ మోడల్ లాండ్రీ బిజినెస్ దేశంలోనే లేదు. కాబట్టే బాలీవుడ్ స్టార్స్ సోహా అలీ ఖాన్, కునాల్ ఖేము యూక్లీన్‌లో పెట్టుబడులు పెట్టారు. టెక్నాలజీ సాయంతో బట్టలు ఉతకడం, సోషల్ మీడియాలో ప్రచారం, పర్యావరణహితమైన పద్ధతులు.. వినియోగదారులను భలేగా ఆకట్టుకున్నాయి. ఇప్పటికే యూక్లీన్ ఫ్రాంచైజీలు నేపాల్, బంగ్లాదేశ్‌లలో ఓ ఉతుకు ఉతుకుతున్నాయి! మరిన్ని దేశాల్లో వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు తనేజా.


# అందంగా కనిపించాలా? ఈ తప్పులు అస్సలే చేయవద్దు, అవేంటంటే..

చర్మ సంరక్షణ పద్ధతులు ఒక్కొక్కరివి ఒక్కోలా ఉంటాయి. అందరి లక్ష్యం అందంగా కనిపించడమే. ముఖ చర్మం అందంగా, కాంతివంతంగా, మెరిసేలా కనిపించాలని, పొడిబారకుండా, మచ్చల్లేని ముఖం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అందుకోసం పాటించే పద్ధతుల్లో తేడాలు ఉండొచ్చు. స్కిన్‌కేర్ రొటీన్‌కు సంబంధించి అపోహలు చాలానే ఉన్నాయి. వాటిని చాలా మంది నిజమనే నమ్ముతుంటారు. ఆ అపోహలు ఏంటి, అసలు నిజాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సెక్స్ సమయంలో వచ్చే సమస్యలివే, వాటిని ఎలా నివారించాలంటే?

యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్: యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్ మార్కెట్‌లో చాలానే ఉన్నాయి. వాటి ఉద్దేశం వయస్సు మీద పడుతున్న కొద్దీ చర్మం మారుతూ వస్తుంది. అలా అవ్వకుండా నిత్య యవ్వనంలా ఉంచుతుందని యాడ్స్, ప్రమోషన్స్ చేస్తూ ఆ ఉత్పత్తులను అమ్ముతుంటారు. అయితే ఈ క్రీముల వల్ల పెద్దగా ఫలితం ఉండదని అంటారు నిపుణులు. చర్మ వయస్సును ఏ ప్రొడక్ట్స్ కూడా తగ్గించలేవని చెబుతున్నారు. అయితే చర్మ సమస్యలు తగ్గించడానికి మార్కెట్ లో ఉన్న పలు ప్రొడక్ట్స్ పని చేస్తాయని చెబుతున్నారు. మొటిమలు, చర్మం పొడిబారడం, నల్ల మచ్చలు, కళ్ల కింద డార్క్ సర్కిల్స్ లాంటి వాటి కోసం మార్కెట్ లో చాలానే ఉత్పత్తులు ఉన్నాయి. అవన్నీ బాగానే పని చేస్తాయి. అయితే వయస్సు పెరిగే కొద్దీ చర్మంపై వచ్చే ముడతలు, ఫైన్ లైన్స్, స్మైల్ లైన్స్ ను పూర్తిగా తొలగించడం ఏ ఉత్పత్తుల వల్ల అవ్వదని స్పష్టం చేస్తున్నారు.

లగ్జరీ బ్రాండ్ లు ఉపయోగించే మార్కెటింగ్ జిమ్మిక్ ఇది. మంచి ఫలితాలు రావాలంటే ఖరీదైన ఉత్పత్తులే వాడాలని చెబుతూ వారి ప్రొడక్ట్స్ అమ్ముకుంటారు. ఇక్కడ దాని ఖరీదు, బ్రాండ్ ముఖ్యం కానే కాదు. ఏదైనా చర్మ సంబంధిత ప్రొడక్ట్ లో చూడాల్సింది.. అందులో వాడిన పదార్థాలు, ఎంత మొత్తంలా వాడారు, అవి మన సమస్యను పరిష్కరిస్తాయా అనేది మాత్రమే చూడాలి. అందమైన, మెరిసిపోయే చర్మం కావాలంటే ఖరీదైన ఉత్పత్తులు కొనాల్సిందే అనేది అపోహ మాత్రమే. అన్ని చిట్కాలు అందరికీ పనిచేయవు: సౌందర్య చిట్కాలు చాలా మందే ఇస్తుంటారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే ఇలాంటి బ్యూటీ టిప్స్ ఇచ్చే ఇన్‌ఫ్లుయెన్సర్లు చాలా మందే ఉంటారు. ఈ చిట్కాలు కొంత వరకు పని చేసినా.. ప్రతి ఒక్కరికీ పని చేస్తాయన్న గ్యారెంటీ ఏమీ లేదు. ఏడాదిలో పొడవైన రోజు జూన్ 21.. ఈ రోజు ఎందుకంత ప్రత్యేకమో తెలుసా? ఒక్కొక్కరి చర్మ తత్వం ఒక్కోలా ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మ రకం భిన్నంగా ఉంటుంది. అందుకే ఒకరి చిట్కాలు మరొకరికి పని చేయకపోవచ్చు. అలాంటప్పుడు సమస్య ఏమిటో తెలుసుకుని ప్రయోగాలు చేసి ఎవరి చర్మానికి సరిపోయే చిట్కాలు వారే తయారు చేసుకోవడం ఉత్తమం.



**మొటిమలను నలిపేయడం:** చాలా మందికి మొటిమలు అంటే చిరాకు. ముఖంపై మొటిమలు వస్తే చాలా ఇబ్బంది పడిపోతుంటారు. కొందరేమో వాటిని నలిపేసి చీము బయటకు తీస్తుంటారు. కానీ ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మొటిమలు చిదిమేయడం వల్ల ఇన్ఫెక్షన్లకు, మరిన్ని మొటిమలకు దారితీయవచ్చు. ఇలా చేయకుండా వైద్యులు సూచించే క్రీములు, జెల్స్ వాడటం మంచి పద్ధతిల. అలాగే తరచూ మంచి నీటితో ముఖాన్ని కడుగుతూ ఉండటం వల్ల మొటిమలను నియంత్రించవచ్చు. సన్‌స్క్రీన్ పెద్దగా అవసరం లేదు!: చర్మ సంరక్షణ ఉత్పత్తులు కోసం చాలా రకాల క్రీములు, జెల్ లు వాడుతుంటారు. కానీ సన్‌స్క్రీన్ కొనడానికి మాత్రం మనసు రాదు. అయితే ఎండ నుండి, సూర్యకిరణాల నుండి చర్మాన్ని సన్‌స్క్రీన్ రక్షిస్తుంది. సూర్య కిరణాల వల్ల చర్మం అందం కోల్పోతుంది. ఎండ వేడిమికి చర్మం పొడిబారుతుంది. దీని వల్ల ఇతర సమస్యలు కూడా రావొచ్చు. అలాగే ఎక్కువ సేపు ఎండకు బహిర్గతం కావడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంది. అందుకే ఇంట్లో నుండి బయటకు వెళ్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోవద్దు.